క్లుప్తంగా

మొక్కలను సంరక్షించాలి



శాంతినగర్: వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పైపాడు రోడ్డు వెంట మున్సిపల్ సిబ్బంది శుక్రవారం మొక్కలు నాటారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛతా హీ సేవ 2024, స్వచ్ఛ దివాళి శుభ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటుతున్నట్లు మున్సిపల్ కార్మికులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కృష్ణవర్ధన్ నాయుడు, వెంకటన్న, మద్దిలేటి, సంజీవరాజు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



శాంతినగర్: పశువులకు వ్యాధి సోకకముందే టీకాలు వేయిస్తే పశు సంపదకు నష్టం వాటిల్లదని శాంతినగర్ పశు సంవర్ధకశాఖ డాక్టర్ పుష్పలత రైతులకు సూచించారు. వడ్డేపల్లి మండలంలోని బుడమొర్సు గ్రామంలో శుక్రవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈసందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకితే పశువులు నడవలేని పరిస్థితి ఉంటుందని, మేపుకు వెళ్లలేక బక్కచిక్కి పోతాయని, పాల దిగుబడి తగ్గుతుందన్నారు. గ్రామంలోని 18 మంది రైతులకు చెందిన 24 ఆవులు, ఎద్దులకు, 105 గేదెలకు కలిపి మొత్తం 129 పశువులకు టీకాలు వేసినట్లు డాక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వీఎల్ఓ వరప్రసాద్, లతీఫ్, బుచ్చమ్మ, వెంకటమ్మ, కృష్ణ, నారాయణగౌడ్ పాల్గొన్నారు.

ఆలయానికి సీసీ కెమెరాల వితరణ



గట్టు: మండల కేంద్రంలోని శ్రీ భవానీమాత ఆలయానికి గద్వాలకు చెందిన మల్లికార్జున్, అశోక్ బ్రదర్స్ సీసీ కెమెరాల వితరణ చేశారు. శుక్రవారం ఆలయానికి చేరుకున్న దాతలు ఆలయ కమిటీ సభ్యులకు సీసీ కెమెరాలను అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు దాతలను సన్మానించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించా. కార్యక్రమంలో ఎస్ఎస్కే సమాజ్ అధ్యక్షుడు కేపీ అంబుసా, కార్యదర్శి ఈరన్న, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రంథాలయ శాఖ జిల్లా చైర్మన్‌కు సత్కారం



అలంపూర్: గ్రంథాలయ జిల్లా చైర్మన్ శ్రీనివాసులు శుక్రవారం అలంపూర్ ఆలయాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అలంపూర్ చౌరస్తాకు విచ్చేయడంతో ఉండవెల్లి, మానవపాడు మండలాలకు చెందిన నాయకులు ఆయను కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో దుబ్బన్న తదితరులు ఉన్నారు.

ఎర్రవల్లి: మండలంలోని బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయాన్ని శుక్రవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈఓ రామన్‌గౌడ్ ఆయనను శేష వస్త్రాలతో సత్కరించగా.. అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో వెంకటేష్‌యాదవ్, గిరిబాబు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు..



ధరూరు: మండలంలోని మన్నాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు మోగేందర్, రవిప్రకాష్, మంజులదేవి, గజేంద్రగౌడ్, అబ్దుల్‌అయ్యూబ్ ను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అలాగే ఇటీవల పాఠశాలకు కొత్తగా వచ్చిన హెచ్ఎం మురళీధర్, ఉపాధ్యాయులు సునీత, అస్లాం, ప్రకాష్, ఫరానాలను కూడా ఘనంగా సన్మానించారు.



గద్వాలలో దీపావళి కిట్లను అందజేస్తున్న న్యాయవాది వరలక్ష్మీదేవి



ధరూరు బీసీ బాలుర వసతి గృహంలో..

భక్తిశ్రద్ధలతో దీపావళి సంబరాలు



తనగలలో మారెమ్మ దేవతకు కుండల్లో మజ్జిగ, చెంబుల్లో కొబ్బరి నీళ్లు తీసుకువెళ్తున్న మహిళలు

సాక్షి, నెట్‌వర్క్: చీకట్లను పారద్రోలి వెలుగులను అందించే దీపావళి పండుగ ఉత్సవాలను గురువారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. పండుగను పురస్కరించుకొని చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ టపాసులను కాల్చి సంబురాల్లో మునిగారు. ఉదయం నుంచే పిల్లలు బాణసంచా కాలుస్తుండటంతో వీధిలన్నీ శబ్దాలతో దద్దరిల్లాయి. దీపాల అలంకరణలో గ్రామాలు అమావాస్య చీకట్లను చేధించి వెలుగులు విరజిమ్మాయి. దీపావళి పండుగ సందర్భంగా భక్తులు శ్రీబాలబ్రహ్మేశ్వరస్వామి, జోగుళాంబ అమ్మవారి ఆలయాలను దర్శించి విశేష పూజలు నిర్వహించారు. గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. శాంతినగర్ మండలంలోని తనగల గ్రామంలో మహిళలంతా ఒక చోట చేరి మట్టి కుండల్లో ఆవు మజ్జిగ, రాగి చెంబుల్లో కొబ్బరి నీళ్లతో గ్రామ దేవత అయిన మారెమ్మ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు జరిపించారు. ప్రిన్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పిల్లిగుండ్ల కాలనీలో బుడగజంగాల పిల్లలకు న్యాయవాది వరలక్ష్మి చేతుల మీదుగ బాణసంచా, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు గిరిబాబు, సభ్యులు ఆనంద్, వినయ్, అనుదీప్ గౌడ్ తదితరులు ఉన్నారు.



అలంపూర్ చౌరస్తాలో..



కేటీదొడ్డిలో..



చెన్నిపాడులో..

ఆదిశిలా క్షేత్రంలో అమావాస్య పూజలు



ఆదిశిలా క్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

మల్దకల్: ఆదిశిలా క్షేత్రమైన స్వయంభు లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం భక్తులు అమవాస్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు రమేషాచారి, రవిచారి స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అదే విధంగా సద్దలోనిపల్లి కృష్ణస్వామి, పాల్వాయి అడవి ఆంజనేయస్వామి, కుర్తిరావులచెర్వు గట్టు తిమ్మప్పస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులు తమ కొత్త, పాత వాహనాలకు అర్చకులతో పూజలు చేయించారు. ఆయా ఆలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

చిన్న జీయర్‌స్వామి జన్మదిన వేడుకలు

ఆదిశిలా క్షేత్రంలో శుక్రవారం చిన్న జీయర్ స్వామి జన్మదిన వేడుకలను ఆయన శిష్యబృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, సీతారామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బాబురావు, అర్చకులు నాగరాజుశర్మ, చంద్రశేఖర్ రావు, అరవిందరావు, వాల్మీకి పూజారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండలంలోని డి.బూడిదపాడు, భైరాపురం, అలంపూర్ చౌరస్తాలోని ఆలయాల్లో అమవాస్య పూజలు నిర్వహించారు. డి.బూడిదపాడు ఆలయంలో ఆంజనేయస్వామికి ఆకుపూజ చేశారు. అనంతరం క్యాతూరు గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



డి.బూడిదపాడు ఆలయంలో ప్రత్యేక అలంకరణలో ఆంజనేయ స్వామి

గట్టు: మండల కేంద్రంలోని గండి ఆంజనేయ స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించారు. ఆలయం వద్ద గట్టుకు చెందిన మంగలి కృష్ణ, పద్మమ్మ దంపతులు అన్నదానం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని, తీర్థ,ప్రసాదాలు స్వీకరించారు. మాచర్లలోని శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మానవపాడు: మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామికి ప్రత్యేకంగా ఆకుపూజలను, అభిషేకాలు నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు.

మతిస్థిమితం లేని మహిళ పోలీసులకు అప్పగింత

గద్వాల క్రైం: మతిస్థితిమితం లేని ఓ మహిళను పోలీసులకు అప్పగించిన ఘటన గద్వాల పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. జిల్లా కేంద్రానికి చెందిన ఓ మతిస్థిమితం లేని మహిళ మధ్యాహ్నం 3 గంటల సమయంలో భీంనగర్‌కాలనీలో ఓ ఇంట్లోకి వెళ్లింది. ఈ క్రమంలో ఇంట్లోని వ్యక్తులు దుండగురాలిగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విషయంపై పట్టణ ఎస్ఐ కళ్యాణ్‌కుమార్‌ను సంప్రదించగా మతిస్థిమితం లేని మహిళగా గుర్తించామన్నారు. మహిళ వివరాలు తెలుసుకుని వారి కుంటుబసభ్యులకు అప్పగిస్తామన్నారు. ఇది ఇలా ఉండగా.. ఆరుబయట ఉన్న వృద్ధురాలి మెడలో బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించేందుకు ప్రయత్నించడంతో తప్పించుకునేందుకు ఇంట్లోకి వెళ్లినట్లు కాలనీవాసులు చెబుతున్నారు. పోలీసుల అదుపులో ఉన్న మహిళను పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి వాస్తవ విషయాలు బహిర్గతం చేయాల్సిందని కాలనీ ప్రజలు కొరుతున్నారు.

ఉద్యమంలో కీలకపాత్ర



గద్వాల అర్బన్: ఉద్యమాల్లో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేద్రంలోని నల్లకుంటలో హమాలి అడ్డా వద్ద ఆయన ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటియూసీ నాయకులు ఆశన్న, ఖాసీం, ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రవీణ్, వంశీ, పాష, ట్రాన్స్‌పోర్టు, రిక్షా కార్మికులు తదితరులు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి విద్యార్థుల పాలాభిషేకం



ఉండవెల్లి: డైట్ చార్జీల పెంపుపై విద్యార్థులు మండలంలోని పుల్లూరు మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. శుక్రవారం ప్రిన్సిపాల్ దేవానందం ఆధ్వర్యంలో నిత్యావసర చార్జీల పెంపుపై హర్షం వ్యక్తం చేశారు.

శాంతిభద్రతల రక్షణకే తనిఖీలు

ఆత్మకూర్: ప్రజా భద్రతలో భాగంగా జాగీలాలతో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ నరేందర్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్, కూరగాయల మార్కెట్, ప్రభుత్వాస్పత్రి, గాంధీచౌక్‌లో పోలీస్ జాగీరాలతో తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. మాదక ద్రవ్యాలు, పేలుడు పదార్థాలు పసిగట్టేందుకు తనిఖీలు చేపట్టినట్లు వివరించారు. ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని అనుమానితుల వివరాలను తెలియపర్చాలని సూచించారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళి



అయిజలో పటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



మల్దకల్‌లో..

అయిజ: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం బీజేపీ నాయకులు భారత ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి భగత్‌రెడ్డి మాట్లాడుతూ ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే 565 సంస్థానాలను భారత ప్రభుత్వంలో విలీనం చేశారని కొనియాడారు. దేశ ఐక్యతకు కృషిచేసిన పటేల్ జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. యువత ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటేష్, లక్ష్మణాచారి, మధు, రాముడు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్: మండలంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ నర్సింహులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు రామాంజనేయులుగౌడు, దేవాసేనారెడ్డి, తిమ్మోతి, జయరాం, రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు డ్రైవర్లకు కనీస వేతనాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు

అలంపూర్: ప్రైవేటు స్కూల్ బస్ డ్రైవర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి డిమాండ్ చేశారు. అలంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం నిర్వహించిన ప్రైవేటు స్కూల్ బస్ డ్రైవర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ బస్ డ్రైవర్లకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. డ్రైవర్లకు పీఎఫ్, ఈఎస్ఐతో పాటు బోనస్ సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లాలో స్కూల్ బస్ డ్రైవర్లపై ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. విధి నిర్వహణలో ప్రమాదం సంభవిస్తే యాజమాన్యం డ్రైవర్లను బాధ్యులను చేస్తుందన్నారు. డ్రైవర్లు ఐక్యతగా ఉంటూ తమ హక్కుల సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. డ్రైవర్లు విధి నిర్వహణలో నిబంధనలు తప్పక పాటించాలన్నారు. మద్యం సేవించి ప్రమాదాలకు కారణం కావద్దని సూచించారు.

డ్రైవర్ల కమిటీ ఎన్నిక

అలంపూర్ చౌరస్తా ప్రైవేటు బస్ డ్రైవర్ల యూనియన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, అధ్యక్షుడిగా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా రాజు, కోశాధికారిగా రవి, ఉపాధ్యక్షుడిగా మద్దిలేటి, సహాయ కార్యదర్శిగా స్వాములు, గోవర్ధన్, కమిటీ సభ్యులుగా మద్దిలేటి, సభ్యులుగా శ్రీరాములు, వెంకటేష్, శంకర్, ఆంజనేయులు, పులేందర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జీకే ఈదన్న, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర, న్యాయవాది మధుసూదన్, చెన్నరాయుడు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేకు ఏర్పాట్లు

గట్టు: సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, ప్రతి ఇంటిని సందర్శించాలని ఎంపీడీఓ చెన్నయ్య కోరారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వేకు సంబంధించి కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేకు సంబంధించిన మెటీరియల్‌ను ఎన్యుమరేటర్లకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ రవి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

రాజోళి: మండలంలో శుక్రవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తహసీల్దార్ పి.రామ్మోహన్, ఎంపీడీఓ ఖాజా మోయినుద్దీన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సర్వే ప్రారంభించారు. 1వ తేదీ నుంచి 3 తేదీ వరకు కుటంబాల వారీగా సర్వే నిర్వహించిన అనంతరం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను నిర్వహించున్నారు. కాగా శుక్రవారం రాజోళిలో ఇళ్ల జాబితాను తయారు చేశారు.

మానవపాడు: మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో ఇంటింటి సమగ్ర సర్వే పక్కాగా నిర్వహించాలని ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని జల్లాపురంలో ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించారు.



జల్లాపురంలో ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ భాస్కర్



రాజోళిలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

విద్యుత్ సరఫరాకు అంతరాయం

అయిజ: పట్టణ సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పవర్ 1 ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేసేందుకు శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ గోవింద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని పాతబస్టాండ్, మద్దిగుంత, ఎస్సీ కాలనీ, మాలపేట, కమతంపేట, రంగుపేట, గాంధీచౌక్, దుర్గానగర్, కోట్ల వీధి, మున్సిపల్ ఆఫీస్ రోడ్డు కాలనీలతో పాటు మండలంలోని బింగుదొడ్డి, జడుదొడ్డి గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

అసత్య ఆరోపణలు చేస్తే చర్యలు తప్పవు

అయిజ: అసత్యాలు, ఆధారాలు లేని ఆరోపణలు ఎవరు, ఎవరిపై చేసినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ విజయభాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మండలంలో ఎవరు పడితేవారు ఏది పడితే అది ఇష్టానుసారంగా సోషల్ మీడియాలో పోస్టులు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఆధారాలు లేకుండా పెట్టే పోస్టులు పెట్టే వారిని బాధ్యులుగా చేస్తూ వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

లారీ, కారు ఢీ: కారు బోల్తా

ఉండవెల్లి: మండలంలోని జాతీయ రహదారిపై పుల్లూరు శివారులోని ఉత్తర ఫీడ్స్ సమీపంలో హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపుగా ప్రయాణిస్తున్న కారును లారీ ఢీ కొట్టిన ఘటన చోటు చేసుకుంది. గురువారం కర్నూల్‌కు చెందిన మంజూర్‌అహ్మద్ అనే వ్యక్తి అతడి స్నేహితులు ముగ్గురితో కలిసి కర్నూల్‌కు ప్రయాణిస్తుండగా వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. దీంతో కారు అదుపు తప్పి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. కారులో ఉన్న వారికి ఎలాంటి కాలేదన్నారు.

పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం

అమరచింత: ఇంట్లోని గొడవల కారణంగా తీవ్ర మనస్తాపంతో నందిమళ్ల గ్రామానికి చెందిన మూలమళ్ల కృష్ణ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలోకి వెళితే.. కృష్ణ మద్యానికి బానిస కావడంతో కొన్ని రోజుల నుండి భార్యాభర్తలు మధ్య తరుచూ గొడవలు జరుగుతుండేవి. భార్యతో గొడవ పడిన కృష్ణ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పరుగుల మందు తాగిన తర్వాత.. తనే ఆత్మకూర్ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లగా.. వైద్యులు సకాలంలో వైద్యం అందివడంతో ప్రాణాపాయం తప్పింది.

షేక్‌అలీషా దర్గా ఉర్సు

వనపర్తి రూరల్: పెబ్బేరు పట్టణ కేంద్రంలోని షేక్‌అలీషా తాతయ్య దర్గా ఉర్సు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టే ఇలాంటి ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని, హిందూ ముస్లిం అని తేడా లేకుండా భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేయడం వారి ఐక్యతను చాటుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి



ఎర్రవల్లి: మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సోమనాద్రి, రాజు, నర్సింహ, బజారి, మద్దిలేటి, బీసన్న, వెంకటేష్, అల్లబకాష్, పెద్ద లక్ష్మన్న, కార్యకర్తలు ఉన్నారు.

ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం



కేటీదొడ్డి: ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైన ఘటన గురువారం రాత్రి మండల కేంద్రంలో జరిగింది. వివరాలు.. కేటీదొడ్డికి చెందిన ముంత ఉరుకుంద కుటుంబంతో పూరి గుడిసెలో నివసిస్తున్నాడు. గురువారం రాత్రి షార్ట్‌సర్క్యూట్‌తో గుడిసెకు నిప్పంటుకుంది. ప్రమాదంలో 7 క్వింటాళ్ల సీడ్ పత్తితో పాటు రూ.లక్ష నగదు, దుస్తులు, వంట సామగ్రి, 3 తులాల బంగారు ఆభరణాలు, బియ్యం సహ నిత్యావసరాలు కాలిపోయాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బాధితులను పరామర్శించి ఆర్థికసాయం కింద రూ. 10వేలు బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ నల్లా హనుమంతు, గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్‌గౌడు, సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, మాజీవైస్ఎంపీపీ రామకృష్ణనాయుడు, ఉరుకుందు, చక్రదర్, టీచర్‌గోవిందు, వెంకన్‌గౌడు, నవీన్, నాగేంద్రయాద్ ఉన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

బాధిత కుటుంబ సభ్యులను ఎస్ శ్రీనివాసులు పరామర్శించారు. అండగా ఉంటామని హామీనిచ్చారు. అనంతరం నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ రంజిత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతుకు గ్రామస్తుడి శ్రమదానం



అయిజ: మండలంలోని మాగోనిపల్లి గ్రామంలో ప్రధాన రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రయాణానికి ప్రతికూలంగా మారడంతో అదే గ్రామానికి చెందిన కుర్వ రంగన్న శుక్రవారం శ్రమదానం చేసి రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చాడు. ఎవ్వరూ ముందుకు రాకపోవడంతో పలుగు, పారా పట్టి తట్టలో మట్టిని నింపి రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో మట్టి కప్పాడు. అధికారులు, పాలకులు పట్టించుకోకపోయినా సరే గ్రామస్తుడు ఒక్కడు శ్రమదానం చేసి రోడ్డుకు మరమ్మతు చేయడంతో వివిధ గ్రామాల ప్రజలు రంగన్నను అభినందించారు.